నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం11
ఏప్రిల్ 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు

# వైన్ షాపులు మూత...బెల్టు షాపుల మోత...

-టార్గెట్ పేరుతో మూత  సగం మద్యం బెల్టు షాపులకు

మద్యపానం ప్రియుల జేబులకు చిల్లు

-మామూళ్ల మత్తులో అధికారులు

-సొమ్ముచేసుకొంటున్న ఉద్యోగులు.



మద్యం ప్రియులతో కిక్కిరిసిన బార్ దృశ్యం.


సాయంత్రం 6గంటలకు ప్రభుత్వ వైన్ షాపు మూసివేసిన దృశ్యం.

**నెల్లూరు ప్రతినిధి, మూరంరెడ్డి సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్ ).** పెళ్ళాం బిడ్డల నోటి కాడి డబ్బు మద్యం కోసం ఖర్చు చేస్తూ అప్పుల ఊబి లో ఉన్నా మద్యపాన ప్రియులకు జగనన్న సర్కార్ మరో షాక్ ఇచ్చింది. ఇప్పటికే దేశంలో ఎక్కడా లేని నాసిరకం బ్రాండ్ లతో మద్యపాన ప్రియులు అనారోగ్యం కు గురి అవుతుంటే, రేట్లు ఆకాశనంటూతుంటే టార్గెట్ ల పేరుతో మద్యపాన ప్రియుల జేబులకు పరోక్షంగా చిల్లు పెడుతుంది. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ప్రభుత్వ మద్యం షాపు లు మొన్నటి వరకు ఉదయం 11గంటలు నుంచి రాత్రి 9గంటలు వరకు తెరిచి మద్యం వ్యాపారం చేసేవారు. ప్రస్తుతం మద్యం షాపు లకు ఇంత మద్యం మాత్రమే అమ్మాలని టార్గెట్ పెట్టారు. రోజులో ఈ టార్గెట్ సమయం పూర్తి అయినా వెంటనే షాపు లు మూసివేయాలనే ఆదేశాలు వచ్చాయి. దీంతో జిల్లా లోని అన్నీ షాపు లు సాయంత్రం కి మూత పడుతున్నాయి. కూలీ పనులు చేసుకొని శారీరక బాధలు తీర్చుకొనేందుకు వైన్ షాపు ల వద్దకు వెళ్లిన మద్యపాన ప్రియులకు తాళం వేసిన షాపు లు దర్శనమిస్తున్నాయి. దీంతో చేసేది ఏమిలేక మద్యపాన ప్రియులు బార్లు, బెల్టు షాపు ల వద్దకు పరుగులు తీసి అధిక ధరలకు మద్యం కొనుగోలు చేస్తున్నారు.

**బెల్టు షాపు ల మోత.......**

టార్గెట్ నిబంధనలు వైన్ షాపు ఉద్యోగుల పాలిట కల్పవృక్షము గా మారి పోయింది. దీంతో టార్గెట్ లోని సగం మద్యం బెల్టు షాపు నిర్వాహకులకు అమ్ముకొంటున్నారు. ఒక క్వాటర్ బాటిల్ పై 30రూపాయలు తీసుకొని బెల్టు షాపు నిర్వాహకులకు అందించి తమ జేబులు నింపుకొంటున్నారు. వీటిని బెల్టు షాపు నిర్వాహకులు క్వార్టర్ పై 70రూపాయలు నుంచి 100రూపాయలు వరకు పెంచి మద్యపాన ప్రియులకు ఇచ్చి సొమ్ము చేసుకొంటున్నారు.

**మద్యం ప్రియుల జేబులకు చిల్లు....**

టార్గెట్ ల పూర్తి పేరుతో సాయంత్రం కు లోపే వైన్ షాపు లు మూసి వేయడం పేద మద్యం ప్రియులకు అవరోధం గా మారి పోయింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు పని చేస్తేనే వారికి కూలీ డబ్బులు చేతులో పడుతాయి. వాటిని తీసుకొని మద్యం షాపు లకు వెళ్ళితే అక్కడ తాళం వేసిన వైన్ షాపు లు కనబడుతున్నాయి. రోజంతా చేసిన కాయకష్టం తో మద్యం వేస్తేనే నిద్ర పట్టే నిరుపేద కూలీలు చేసేది ఏమి లేక బెల్టు షాపు లకు పరుగులు తీస్తున్నారు. అక్కడ బెల్టు షాపు నిర్వాహకులు క్వాటర్ బాటిల్ 70నుంచి 100రూపాయలు వరకు అధిక ధరలకు విక్రయించడం తో పేద ప్రజల జేబులకు చిల్లులు పడుతున్నాయి. ప్రభుత్వ దరలే ఆకాశఅంటుతుంటే ఈ అధిక ధరలు తమ కూలీ డబ్బుల్లో సగం పై ఖర్చు పెట్టిస్తాయని నిరుపేద మద్యం ప్రియులు ఆవేదన చెందుతున్నారు

**మామూళ్ళ మత్తులో అధికారులు...**

బెల్టు షాపు లు నిర్వహించడం చట్టరీత్యా నేరమైన వారి నుంచి నెలసరి మామూళ్లు వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో బెల్టు షాపు లు 24 గంటలు పనిచేస్తున్నా సెబ్ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటివరకు జిల్లా లో కొన్ని బెల్టు షాపు లపై దాడులు చేసి మద్యం పట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. బెల్టు షాపు ల్లో పట్టుబడిన మద్యం బాటిల్లు పై లేబుల్ ఆధారంగా ఆ మద్యం బాటిల్ లు ఏ వైన్ షాపు నుంచి వచ్చాయో తెలుస్తుంది. మద్యం పట్టుకొన్న అధికారులు వాటి ఆధారంగా వైన్ షాపు లపై కేసు లు పెట్టడం లో విఫలమౌతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మామూళ్లు విషయం లో వివాదం వస్తే ఆ బెల్టు షాపు లను పట్టుకోవడం తప్పా ఆ మద్యం ఏ వైన్ షాపు నుంచి వచ్చిందో పట్టించుకొనే తీరిక సెబ్ అధికారులకు ఉండటంలేదని విమర్శిస్తున్నారు. సెబ్ అధికారులు స్పందించి పేద ప్రజల రక్తం పీల్చి జలగాల తయారైనా ఈ బెల్టు షాపు లను అదుపులోకి తెచ్చి పేద ప్రజలను రక్షించాల్సివుంది.

## మే 13న ఆలోచించి ఓటేయండి....

- నెల్లూరు అభివృద్ధి మీ చేతుల్లోనే ఉంది

- ఎమ్మెల్యేగా నారాయణ, ఎంపీగా వేమిరెడ్డిలను గెలిపించండి

- భారతదేశంలోనే నెల్లూరుని నెం. 1 స్మార్ట్ సిటీగా మారుస్తారు

- మాజీ మంత్రి డాక్టర్ నారాయణ కుమార్తె షరణి

- 10వ డివిజన్ లో ఎన్నికల ప్రచారం

- షరణికి ఘన స్వాగతం పలికిన డివిజన్ నాయకులు, ప్రజలు



**నెల్లూరు సిటీ ( మేజర్ న్యూస్)** మే 13న ఆలోచించి ఓటు వేయాలని...నెల్లూరు అభివృద్ధి మీ చేతుల్లోనే ఉందని మాజీ మంత్రి , నెల్లూరు సిటీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్త్ షరణి తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆమె నెల్లూరు నగరం 10 వ డివిజన్‌లోని అరుంధతీయవాడ తదితర ప్రాంతాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లతో కలిసి పర్యటించారు. ముందుగా షరణికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డివిజన్‌లో ప్రతీ ఇంటికి ప్రజలు, యువతతో మాట్లాడి...

మిగతా 2లో

## కలిగిరి ప్రచార భేరి కిక్కిరిసింది....

రోడ్ షో లో పెద్దయెత్తున పట్టణ ప్రజలు.

ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ కి బ్రహ్మరథం.

అడుగడుగునా నీరాజనాలు బ్యాండ్ మేళం బాణా సంచాలు పూల వర్షంతో అపూర్వ స్వాగతం



**కలిగిరి(మేజర్ న్యూస్ )**కలిగిరి పట్టణంలో పల్లె పల్లెకు కాకర్ల ప్రచార బేరి కిక్కిరిసింది. తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలతో పాటు అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎన్నికల ప్రచార బేరిలో నెల్లూరు ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉదయగిరి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి కలిగిరి ప్రధాన రహదారి వెంబడి ప్రచారం నిర్వహించారు. ప్రతి షాపు వద్దకు వెళ్లి తెలుగుదేశాన్ని ఆదరించాలని సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్ధించారు. అనంతరం ప్రచార రథం పై అభివాదం చేస్తూ ప్రధాన

మిగతా 2లో

## పోలింగ్ ఏజెంట్లను పూర్తిస్థాయిలో నియమించుకోవాలి

- జిల్లా కలెక్టర్ హరి నారాయణన్



**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్)**సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు పోలింగ్ ఏజెంట్లను పూర్తి స్థాయిలో నియమించు కోవాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ చెప్పారు. బుధవారం

మిగతా8లో

## ఓటర్లను ప్రలోభ పెడితే కఠిన చర్యలు

వేదాయపాలెం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఎస్పీ

ఆరిఫ్ హాఫీజ్



8లో

# నెల్లూరు నియోజకవర్గం

## ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలో...స్ట్రాంగ్ రూములను పరిశీలించిన ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అసెంబ్లీ,పార్లమెంట్ స్థానాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులను భద్రపరిచే స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ బుధవారం పరిశీలించారు. ప్రియదర్శ ని కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములు , కౌంటింగ్ కేంద్రం భద్రత ఏర్పాట్లపై ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. కౌంటింగ్ కేంద్రాల ఇరువైపులా బారికేడ్లు ఏ విధంగా ఏర్పాటు చేయాలి, కేంద్ర సాయుద దళాలను, జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులను ఏ విధంగా ఉపయోగించాలి, లోకల్ పోలీసులు చేత ఎక్కడ బందోబస్తు ఏర్పాటు చేయాలి, స్ట్రాంగ్ రూమ్ కి ఈవీఎం బాక్సులు వచ్చే బస్సులను ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఏ విధంగా చూసుకోవాలి తదితర వివరాలను ఎస్పీ క్షుణ్ణంగా ఆరా తీశారు. అదేవిధంగా స్ట్రాంగ్ రూమ్ లో చుట్టుపక్కల ప్రాంతాలను ప్రధాన మార్గాలను పరిశీలించి, రక్షణ పరంగా ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. కళాశాల చుట్టుపక్కల ఏర్పాటు చేయనున్న మూడంచెల భద్రతను, సిసి కెమెరాల ఏర్పాటు , ఇతర ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. పోలీస్ అధికారులు ఇతర శాఖల సమన్వయంతో కౌంటింగ్ కేంద్రాలను త్వరితగతిన సిద్ధం చేయాలని ఆదేశాలు. ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ (ఏఆర్), నెల్లూరు రూరల్ డీఎస్పీ పి వీరాంజనేయరెడ్డి, ఏఆర్ పోలీసులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ ప్రార్ధనలకు ఈద్గాల వద్ద ఏర్పాట్లు పూర్తి

### - ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ



రంజాన్ పండుగ సందర్భంగా నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్ధనల కోసం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ తెలియజేసారు. స్థానిక బారా షహీద్ దర్గా ఈద్గా, పాత చెక్ పోస్ట్ ఈద్గా, వెంకటేశ్వర పురం ఈద్గా, ఈద్గామిట్ట ఈద్గా, నజీర్ తోట ఈద్గాలను శానిటేషన్ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల్లో భాగంగా అన్ని ఈద్గాల ప్రాంగణాలను శుభ్ర పరిచి బ్లీచింగ్, సున్నం చల్లించారు. మంచినీటి సదుపాయం, నేల పట్టాలు, పరదాలు, షామియానాలను ఏర్పాటు చేశారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో అన్ని ఈద్గాల్లో విద్యుత్ సౌకర్యం, లైట్లు, లౌడ్ స్పీకర్లు, ఎయిర్ కూలర్లు, ఫ్యాన్లను ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ వెంకట రమణ మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు నిర్వహించుకునేందుకు వీలుగా అన్ని మసీదుల ప్రాంగణాలను క్రమం తప్పకుండా శుభ్రం చేసి పరిసరాలలో ఆధ్యాత్మిక వాతావరణం ఉండేలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు.

గురువారం నాడు జరిగే రంజాన్ పండుగ ప్రత్యేక ప్రార్ధనలకు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో అన్ని వసతులను కల్పిస్తున్నామని, ఈద్గాలకు విచ్చేసే ప్రజలకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక బృందాలను నియమించి పర్యవేక్షిస్తున్నామని డాక్టర్ వివరించారు.

అనంతరం పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 9 వ డివిజన్ బంగ్లా తోటలో జరుగుతున్న డ్రైను కాలువల పూడికతీత పనులను డాక్టర్ పరిశీలించారు.

# కలిగిరి ప్రచార భేరి కిక్కిరిసింది....

రహదారుల వెంబడి రోడ్ షో నిర్వహించారు. రోడ్ షో లో ఎర్రటి ఎండను సైతం లెక్కచేయక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అభ్యర్థులు మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో ఎక్కువ శాతం వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్నారని సాగునీరు లేక బంజర భూముల సైతం బీడు భూములుగా మారాయి అన్నారు. వెలిగొండ ప్రాజెక్ట్ , మరియు సోమశిల హై లెవెల్ కెనాల్ ద్వారా నీటిని ఉదయగిరి ప్రాంతానికి తీసుకువచ్చి వ్యవసాయాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వమని చేతల ప్రభుత్వం కాదన్నారు. కల్తీ మద్యం అమ్మి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. ఇసుక మైనింగ్ దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. ప్రశ్నిస్తే ఎంతటి వారినైనా హతం చేసే దానికి వైసీపీ నాయకులు బరితెగించారని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో పరుగులు పట్టాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఒక అవకాశం ఇవ్వండి అని అడిగితే రాష్ట్ర ప్రజలు వైసీపీని గెలిపిస్తే రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. బటన్ నొక్కుతున్నాను అని చెప్పి పది రూపాయలు ఇచ్చి 100 లాగుతున్నారు అన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో వైసీపీ ప్రభుత్వం చేసింది శూన్యం అన్నారు. వాలంటీర్లు కు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోనికి వస్తే గౌరవ వేతనం 10,000 ఇస్తామని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలో ఇల్లు లేని పేదవారికి ఒక ఇల్లు అయినా కట్టించి ఇచ్చారా అన్నారు. కాంట్రాక్టర్లకు దోసి పెట్టేందుకే పేదలకు ఇళ్ల పేరట జగన్నాటకం ఆడుతున్నారన్నారు. పునాదిరాళ్లకే అవి పరిమితం అయ్యాయని తెలిపారు. ప్రజా సేవకులైన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని కాకర్ల సురేష్ అనే నన్ను మీ అమూల్యమైన ఓటు సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని ప్రార్థించారు.ముందుగా బ్యాండ్ మేళం బాణా సంచాలు పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. కలిగిరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో కలిగిరి నాయకులు యజమాలతో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని కాకర్ల సురేష్ గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బిజ్జం వెంకట కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి కాకు మహేష్ బిసి సెల్ అధ్యక్షులు గంజాం రాఘవేంద్ర సీనియర్ నాయకులు బొల్లినేని రామారావు జి శ్రీనివాసులు నాయుడు మల్లి నేని హుస్సేన్ నాయుడు భాషిం నరసింహనాయుడు నోటి మాల్యాద్రి రెడ్డి సిహెచ్ తాతయ్య వెంగప నాయుడుఉసా మధు ఉస మాల్యాద్రి బొగ్గవరపు వేణు కొండపల్లి వెంకట్రావు జిర్రా పెద్ద అంకిరెడ్డి షేక్ జిలాని భాష జనసేన ఉదయగిరి ఇంచార్జ్ కొట్టే వెంకటేశ్వర్లు నీలి ఓబయ్య దిలీప్ కుమార్ ఉదయగిరి ఇంచార్జ్ కదిరి రంగారావు నందనవనం ప్రభాకర్ రావు వాక మాల్యాద్రి తదితరులు ఉన్నారువనిపెంట సుబ్బారెడ్డి గణపం సుదర్శన్ రెడ్డి ఆరికొండ శ్రీనివాసులు బయ్యపు రెడ్డి కేశవులురెడ్డి జనసేన మండల అధ్యక్షులు సత్యనారాయణ తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులకు కార్యకర్తలు మహిళా సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

# మే 13న ఆలోచించి ఓటేయండి....

వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓటేసి... వేమిరెడ్డి, నారాయణలకు అండగా నిలవాలని ప్రజల్ని కోరింది. అనంతరం షరణి మీడియాతో మాట్లాడారు 2014 నుంచి 2019 వరకు నెల్లూరు నగరాన్ని నారాయణ ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఆయన అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలలోనే 43వేల టిడ్కో గృహాలు మంజూరు చేసి...నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చిన ఘనత మా నాన్నకే దక్కుతుందన్నారు. అదే విధంగా దోమలు లేని నెల్లూరు నగరంగా తీర్చిదిద్దేందుకు ఆయన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ ను తీసుకువచ్చారన్నారు. దాదాపు 90 శాతం రెండు ప్రాజెక్టులు పూర్తయ్యాయన్నారు. కానీ ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిని పూర్తి చేయకుండా పక్కన పెట్టేశాయని ఆరోపించారు. ఆయన దేశ విదేశాలు తిరిగి... ప్రజలు, చిన్నారులకు అందమైన పార్క్ లను నిర్మించారని గుర్తు చేశారు. నిరుపేదలు కడుపునిండా అన్నం తినాలన్న ఉద్దేశంతో అన్న క్యాంటీన్లు తీసుకువచ్చారని...వాటిని కూడా ఈ ప్రభుత్వం మూసేసిందన్నారు. ఇలా...నెల్లూరు నగరంలో ఎన్నో ప్రాజెక్టులను నారాయణ తీసుకువచ్చారని గుర్తు చేశారు. నెల్లూరులోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తవ్వాలంటే...అది ఒక్క నారాయణకే సాధ్యమని చెప్పారు. భారతదేశంలోనే నెల్లూ రుని నెం.1 మోడల్ సిటీగా తీర్చిదిద్దాలంటే... రానున్న ఎన్నికల్లో ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని,ఎమ్మెల్యేగా మానాన్న నారాయణను భారీమెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రజల్ని అభ్యర్థించారు.

### 5వ డివిజన్ నెల్లూరు ని స్మార్ట్ సిటీ గా చేసేందుకు నారాయణ ని గెలిపించండి అంటూ వారి

# సతీమణి పొంగూరి రమాదేవితో ప్రచారం



**నెల్లూరు మేజర్ న్యూస్** మాజీ మంత్రివర్యులు తెలుగుదేశం జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి పొంగూరు నారాయణ ని సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించండి,ఈ ప్రాంతంలో ఎండ్ టు ఎండ్ రోడ్లు వేసి అభివృద్ధిని సాధించిన నారాయణ కి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి నెల్లూరు ని స్మార్ట్ సిటీ గా చేసేందుకు సహకరించండి అంటూ వారి సతీమణి శ్రీమతి పొంగూరి రమాదేవి తో ప్రచారం లో పాల్గొని మద్దతు తెలిపిన జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,5వ డివిజన్ నాయకుడు రవి మరియు స్థానిక తెలుగుదేశం జనసేన కార్యకర్తలు..

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## ముస్లిం సోదరసోదరీమణులకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు

### - మేయర్ స్రవంతిజయవర్ధన్



**నెల్లూరు కార్పొరేషన్( మేజర్ న్యూస్)**ఉపవాస దీక్షలు పూర్తి చేసుకుని రంజాన్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులకు, నగర ప్రజలందరికీ నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ శ్రీమతి స్రవంతిజయవర్ధన్ శు భాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం ప్రజలందరూ ఈ పవిత్ర రంజాన్ పండుగను వారి కుటుంబాలతో ఉల్లాసంగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, అల్లా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## నెల్లూరు రూరల్ లో కోటంరెడ్డి విస్తృత ప్రచారం

### - 33, 34, 35 డివిజన్లలో పర్యటన



**నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరు రూరల్ అసెంబ్లీ టిడిపి అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా ఆయన ప్రచార వాహనంలో నియోజకవర్గాన్ని చుట్టేస్తున్నారు. అంత ఎండలోనూ ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టి ఆశీర్వదిస్తున్నారు. పోలింగ్ కు సమయం 33 రోజులు మాత్రమే ఉండటంతో కోటంరెడ్డి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బుధవారం ఆయన 33, 34, 35వ డివిజన్లలో ప్రచారం నిర్వహించారు. ముందుగా 33వ డివిజన్ లోని వెంగళరావునగర్ కు వెళ్లగా స్థానిక ప్రజలు ఆయనకు పూలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ తన కుటుంబం మొత్తం మిమ్మల్నే నమ్ముకుని ఉందని అన్నారు. మీ ఆశీర్వాదం ఎప్పుడూ ఇలాగే ఉండాలని అంటూ వచ్చే నెల 13వ తేదీ జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. తన కోసం ఈ 33 రోజులు కష్టపడి పనిచేయాలని, వచ్చే ఐదేళ్లు మీ కోసం నేను కష్టపడతానని విజ్ఞప్తి చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన మొదటి మూడు నెలల్లోనే పొదలకూరు రోడ్డును అందమైన, సుందరమైన రోడ్డుగా తీర్చిదిద్దుతానని కోటంరెడ్డి హామీ ఇచ్చారు. ప్రస్తుతం వైసీపి ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారని, ఈ కష్టాలు పోవాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో లేని వ్యక్తులకు ఓటు వేయవద్దని, నిత్యం మీ కోసం అందుబాటులో ఉండే తనను దీవించాలని కోరారు. తర్వాత కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి 34, 35వ డివిజన్లలో ప్రచాం నిర్వహించారు. వైసీపి పాలనలో అధోగతిపాలైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరిగి అభివృద్ధిలోకి రావాలంటే అనుభవజ్ఞులైన చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని పేర్కొన్నారు. వైసీపి నేతల బెదిరింపులకు వాలంటీర్లు భయపడవద్దని, రాజీనామాలు చేయవద్దని సూచించారు. వాలంటీర్ల వ్యవస్థ యథావిధిగా కొనసాగుతుందని, గౌరవ వేతనం కూడా 10వేలు ఇవ్వనున్నారని వెల్లడించారు. ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, ఎమ్మెల్యేగా తనకు సైకిల్ గుర్తులపై ఓట్లు వేసి గెలిపించి అభివృద్ధికి సహకరించాలని కోటంరెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# కోవూరు నియోజకవర్గం

## కొమురికలో అన్ని సమస్యలను పరిష్కరిస్తాను:: వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



(సూర్య మేజర్ న్యూస్ ఇందుకూరుపేట మండలం) ఇందుకూరుపేట మండలంలో కొమరిక గ్రామంలో కోవూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కోమిలిక గ్రామంలోని పలు సమస్యలు తెలుసుకొని వాటిని ఎన్నికల అనంతరం సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అక్కడ గ్రామస్తులకు మాట ఇచ్చారు. కోమరిక గ్రామంలో పేదలకు ఇల్లు సరిగా లేవని అలాగే మంచినీటి వసతి కూడా లేదని వాటిని కూడా పరిష్కరించే దిశగా పనిచేస్తానని తెలిపారు నేను ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానని గ్రామస్తులకు గుర్తు చేశారు. అనంతరం కొమరిక గ్రామస్తులు క్రేన్ సహాయంతో గజమాలతో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతియ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్ రెడ్డి, యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, మాజీ సర్పంచి వసుంధరమ్మ, స్థానిక నాయకులు తిక్కవరపు సుధాకర్ రెడ్డి, చేవూరు శ్రీనివాసరెడ్డి, మారిపోయిన జనార్దన్ గౌడ్,రామానినారాయణ, మెట్ట రమేష్ రెడ్డి, స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం



బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:- మండలంలోని ఇసుక పాలెం వడ్డీ పాలెం లో ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి నిర్వహించారు. వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డికి గ్రామంలో అడుగగును బ్రహ్మరథ పడుతూ హారతులు ఇస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యలు తెలుసుకుని వాటిని ఎన్నికల అనంతరం సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో మంచినీటి సమస్య ఎక్కువగా ఉందని దృష్టికి వచ్చిందని గెలిచిన వెంటనే త్రాగునీటి సమస్య పరిష్కరిస్తానని తెలిపారు. పేదలకు ఇళ్ల పట్టాలు అలాగే ఇల్లు లేని వారికి ఇల్లు కట్టిచ్చే విధంగా అలాగే సమస్యల పరిష్కరించే విధంగా పనిచేస్తానని తెలిపారు. నేను ప్రజా సేవ కోసం రాజకీయాల్లోకి వచ్చానన్నారు. అవినీతి పాలన అంతమొందించేందుకు ప్రజా సంక్షేమ పాలన అమలు జరగాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ఆమె తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె తెలిపారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను ఇంటింటికి అందజేశారు. ఈ ప్రచారంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పొలం రెడ్డి దినేష్ రెడ్డి, బత్తల హరికృష్ణ, నెల్లూరు ప్రభాకర్ రెడ్డి, దుగ్గిశెట్టి హరినాథ్, వల్లూరి శ్రీనివాసులు, పుట్ట ధనలక్ష్మి, జూగుంట కళ్యాణ్, ప్రత్యూష, ఎంవి శేషయ్య, వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం టిడిపి కూటమిని గెలిపించండి

బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:- రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అర్జున్ రెడ్డి కోరారు. బుధవారం నగర పంచాయతీలో ని 8,9 వార్డులలో ఎన్నికల ప్రచారం ఇంటింటికి తిరిగి నిర్వహించారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ,వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి లను గెలిపించాలని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే టిడిపి కూటమి గెలిపించాలని కోరారు. వంటింటికే పరిమితమైన మహిళలు డ్వాక్రా సభ్యులుగా చేర్చి వివిధ బ్యాంకుల ద్వారా వారికి రుణాలు ఇచ్చి వారి కాళ్ళ మీద వారు నిలబడే విధంగా ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. అలాగే నిరుద్యోగ సమస్యలను గాలికి వదిలేసారని ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా ప్రతి సంవత్సరం లక్షలాది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం నేడు ఒక్కరికి కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడం బాధాకరమన్నారు. అలాగే రైతు సంక్షేమ పథకాలు అంటూ ఏ ఒక్క రైతుకు ఈ ప్రభుత్వం న్యాయం చేయలేదన్నారు రానున్న రోజుల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే అన్ని రంగాలలో మహిళలు రాణిస్తూ ఆర్థిక అభివృద్ధి సాధించగలరన్నారు. ఇదే కాకుండా మహిళా సంక్షేమం కోసం వివిధ పథకాలు



ప్రవేశపెట్టి వారి ఆర్థిక పురోభివృద్ధికి దోహదపడుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు అందించడంతోపాటు అన్ని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అందేటట్లు చూస్తామని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాల ప్రవేశపెట్టారని ఈ పథకాలు ప్రతి పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ టిడిపి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని వేమిరెడ్డి దంపతుల తనయుడు అర్జున్ రెడ్డి కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎర్రం రెడ్డి గోవర్ధన్, ఎం.వి శేషయ్య, మైనార్టీ నాయకులు బచ్చ భాయ్ , వింజం రామానాయుడు, వింజమహేష్, దుగ్గిశెట్టి హరినాథ్, పెంచల ప్రసాద్, ఉసురుపాటి ప్రసాద్, బిజెపి నాయకులు కాసా శ్రీనివాసులు, రామిశెట్టి మోహన్, శ్రీనివాసులు, జనసేన నాయకులు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# ధనవంతులకి పేద ప్రజలకి మధ్య పోటీ

బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-రాష్ట్రంలో ఎన్నికల కురుక్షేత్రం మొదలైందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కోవూరు శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మండల పరిధిలోని జొన్నవాడ గ్రామంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తితో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామంలో ప్రజలు ప్రసన్నకు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా గుమ్మడికాయలు కొడుతూ హారతులు పడుతూ బాణాసంచా కాలుస్తూ స్వాగతం పలికారు. కామాక్షితాయి దేవస్థానం వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు సంవత్సరాల కాలంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించారన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో జరుగుతున్న ఎన్నికలు ధనవంతులకు పేద ప్రజలకు జరుగుతున్నవి అని అన్నారు. డబ్బుకు ఆశపడ్డ వారు పార్టీని వీడి టిడిపిలో చేరుతుంటే తమను నమ్ముకున్న వారు తమతోనే ఉన్నారన్నారు. ప్రజలు తమ ఓటు హక్కుతో వారికి బుద్ధి చెబుతారన్నారు. ముఖ్యమంత్రి జగన్ గెలిచిన వెంటనే నవరత్నాలు పథకం ద్వారా పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారు అన్నారు. 33 పథకాలను ఇస్తూ 2 లక్షల75 వేల కోట్లు నేరుగా పేదల అకౌంట్లో వేయడం జరిగిందన్నారు. జొన్నవాడ గ్రామంలో 16 కోట్ల వరకు ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్ అమ్మ ఒడి ఫీజు రీయంబర్స్మెంట్, నాడు నేడు, ఆసరా చేయూత ఇలా అనేక పథకాలను ప్రజలకు అందించారు అన్నారు. రాష్ట్రంలో పేదరికం అనేది ఉండకూడదు అని ముఖ్యమంత్రి జగన్ ఇన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారు అన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు చేయని అభివృద్ధిని ఐదు సంవత్సరాల కాలంలో జగన్ చేసి చూపారన్నారు. పార్టీలు కులాలు వర్గాలు చూడకుండా సంక్షేమ పథకాలు అందించామన్నారు. ఈరోజు ఎలక్షన్స్ వచ్చాయని ప్రజల ముందుకు వస్తున్న



వారు కరోనా సమయంలో ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. ఒక్క జగన్ ఓడించడానికి తెలుగుదేశం బిజెపి జనసేన కూటమిగా వచ్చిందన్నారు. ఇప్పుడు ప్రజల వద్దకు వచ్చి జగన్ ఏమి చేయలేదంటూ చెప్పేవారికి ప్రజలే గట్టిగా సమాధానం చెబుతారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చిన ప్రతి హామీని నెరవేర్చామన్నారు. వాలంటరీ వ్యవస్థను తీసుకుని వచ్చి ప్రతి 50 ఇల్లు వారికి అప్పజెప్పితే అటువంటి వారి మీద నిమ్మగడ్డ రమేష్ ద్వారా కోర్టులో వేశారన్నారు. వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేసి పనిచేస్తున్నారన్నారు. మొదటినుండి తెలుగుదేశం పార్టీని నమ్ముకుని సేవ చేసిన వారికి ద్రోహం చేస్తూ కొత్తగా డబ్బు కట్టలు తీసుకున్న వారికి టీడీపీలో ప్రాధాన్యత ఇస్తున్నారు అన్నారు. ప్రసన్నకుమార్ రెడ్డిని ప్రజలను ఎవరు కొనలేరని కోవూరు నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలవడం తధ్యమన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు గాని ప్రజలు గాని తిరిగి ముఖ్యమంత్రిగా జగన్ ను చూడాలనుకుంటున్నారన్నారు. ఎంపీ అభ్యర్థిగా వేణుబాక విజయసాయిరెడ్డి అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నామని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఇసుక పాలెం పంచాయతీకి చెందిన కొక్కిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి 200 మందితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ మోర్ల సుప్రజ, అనంతమ్మ, జయంతి, శ్రీదేవి, మల్లారెడ్డి, కోటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ఎరటపల్లి శివకుమార్ రెడ్డి, చెర్లో సతీష్ రెడ్డి, నల్లపరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి, నల్లపురెడ్డి రజిత్, చీర్ల ప్రసాద్ యాదవ్, శ్రీనివాసులు రెడ్డి, టంగుటూరు మల్లికార్జున్ రెడ్డి, రాహుల్, తదితరులు ఉన్నారు.

# వన్ సైడ్ రాజకీయాలకు స్వస్తి -మాజీ ఎం. పి. టి. సి. కొండారెడ్డి



బుచ్చిరెడ్డి పాలెం (మేజర్ న్యూస్ ) సాలుమానుపురం గ్రామం లో ఇప్పటివరకు వన్ సైడ్ రాజకీయం జరుగుతుండే దని ఇంక నుంచి ఆలా జరగదు అని గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని మాజీ ఎం పి టి సి. సిద్దన కొండారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన బుచ్చిరెడ్డి పాలెం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో కోవూరు అసెంబ్లీ అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకొని, పార్టీ కండువా కప్పుకొన్నారు.త్వరలో సాలూమానుపురం గ్రామం నుంచి భారీ స్థాయి లో తెలుగుదేశం పార్టీ లోకి చేరికలు ఉంటాయి అన్నారు. ఈ కార్యక్రమం లో సిద్దన మనోహర్ రెడ్డి,జమ్మన. రమణారెడ్డి,మల్లు. రఘురామ్ రెడ్డి, నెల్లూరు వెంకటేశ్వర్లు రెడ్డి,పాపుదిప్పు శ్రీనివాసులు రెడ్డి, సన్నపురెడ్డి అంకిరెడ్డి, బత్తలపల్లి. రమణారెడ్డి, సింగన సుబ్బారామిరెడ్డి,రాఖీ, సూరి, కొండారెడ్డి,పర్వతరెడ్డి హాజరత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి వీడి తెలుగుదేశం పార్టీలో కి వందమంది చేరిక

బుచ్చి రెడ్డి పాలెం (మేజర్ న్యూస్ )వైఎస్ఆర్సిపి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో 100 మంది చేరినట్లు కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి తెలిపారు. మండలంలోని చెల్లాయి పాలెం, సాల్మన్ పురం, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని 4, 5 వార్డులలో కలిపి 100 మంది చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముందుగా అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కలిపిస్తామన్నారు. మా కుటుంబాన్ని, తెలుగుదేశం పార్టీ ని నమ్ముకొన్నవారికి అండగా ఉంటామన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకొని, పార్టీ కండువాలు వేయించుకొన్నారు. ఈ కార్యక్రమం లో సూరా శ్రీనివాసరెడ్డి , బత్తల హరికృష్ణ, దుగ్గిశెట్టి హరినాథ్, అందే ప్రత్యూష,



కోకిల హరి, వింజం రమేష్, గుత్తా శ్రీనివాసులు, వల్లూరు రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలనకు ప్రజలే స్టార్ క్యాంపెయినర్లు

## ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

### అభివృద్ధికి, సంక్షేమానికి రూ.18 కోట్లు అందచేత

**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్.** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి కుటుంబానికి సంక్షేమాన్ని అందచేశారని, ఆ సంక్షేమ పాలన కొనసాగేందుకు ప్రజలే స్టార్ క్యాంపెయినర్లుగా మారి ప్రతి ఒక్కరిని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసేలా చేయాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం ఏఎస్ పేట మండలం జమ్మవరం, కాకర్లపాడు గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే మేకపాటి ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ జమ్మవరం పంచాయతీకి రూ.1.20 కోట్లు అభివృద్ధి నిధుల కోసం అందచేయడం జరిగిందన్నారుముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డీబీటీ, నాన్ డీబీటీల రూపంలో రూ.13.88 కోట్లు వివిధ సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు అందచేయడం జరిగిందని వివరించారు. 38 మంది విద్యార్థులకు ట్యాబ్ లు అందచేశారని, చుక్కల భూములు 60 మంది రైతులకు 182 ఎకరాల్లో సమస్యను పరిష్కరించడం జరిగిందని అన్నారు. అదే విధంగా 37 మంది రైతులకు సాదాబైనామా 38 ఎకరాల్లో సమస్యను పరిష్కరించడం జరిగిందని తెలిపారు నోషనల్ ఖాతాలు 63 మందికి సమస్యలు పరిష్కరించడం జరిగిందని వివరించారుగతంలో ఏ ప్రభుత్వం ఇంతటి అభివృద్ధిని ప్రజలకు అందచేయలేదన్న



విషయం ప్రజలే గమనించాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి జడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ ఎంపీపీ పద్మజా రెడ్డి మండల జెసిఎస్ కన్వీనర్ వెంకట రమేష్ రెడ్డి రాజవోలు సొసైటీ అధ్యక్షులు కల్లూరు ప్రభాకర్ రెడ్డి అంబవరపు కోటిరెడ్డి జమ్మవరం సర్పంచ్ దొరసానమ్మ ఎంపీటీసీ సభ్యురాలు వైఎస్ఆర్సిపి మండల నాయకులు గూడ భాస్కర్ రెడ్డి సూర శ్రీనివాసరెడ్డి గోసల శ్రీనివాసరెడ్డి తిప్పిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి వెంకు రెడ్డి వివిధ గ్రామాలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు

## టిడిపిలోకి కొనసాగుతున్న వలసల పర్వం

### కీలకంగా వ్యవహరిస్తున్న యోగి

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండల వ్యాప్తంగా వైసిపి కీలక నాయకులతోపాటు, ఆ పార్టీ కోసం పాటుపడిన కార్యకర్తలు టిడిపి లోనికి వలసలు పోతున్నారు.బుధవారం సోమశిల కు చెందిన వైసిపి నాయకుడు పిండిక శ్రీను ఆనం సమక్షంలో టిడిపి సీనియర్ నాయకుడు యోగి పెంచలయ్య ఆధ్వర్యంలో ఆ పార్టీలోకి చేరారు.సోమశిల లో గత కొన్ని రోజులుగా యోగి పెంచలయ్య క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు. అనంతసాగరంలో గత ఆదివారం జరిగిన ప్రజా గలం కార్యక్రమానికి ఆయా పార్టీలకు చెందిన వెయ్యి మందిని గ్రామం నుంచి తరలించి ఆనం ప్రశంసలు పొందారు. పెంచలయ్య ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన మరి కొంతమంది టిడిపి తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ



కార్యక్రమంలో పార్థసారధి నాయుడు, పొంగూరు మురళి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



**సంగం (మేజర్ న్యూస్)**సంగం లోని శ్రీ కామాక్షీదేవి సమేత సంగమేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి అమ్మవార్లకు పులి వాహన సేవ ఘనంగా జరిగింది. అర్చకులు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పుష్పాలంకరణ చేసి సింహ వాహనంపై కొలువుదీర్చారు. అనంతరం మంగళవాయిద్యాల మధ్య స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం వైభవంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పెరుమాళ్ళ రవీంద్రబాబు, ప్రధాన అర్చకులు గోపాల కృష్ణమూర్తి, అర్చకులు నాగేంద్ర స్వామి తదితరులు పాల్గొన్నారు.



సంగం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నెల్లూరు జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధిDr. ఖాదర్ వలీ గారు ఆకస్మికంగా సందర్శించడం జరిగినది.PHCస్థానిక వైద్యాధికారి తో కలిసి ఫార్మసీ విభాగాన్ని,వ్యాక్సిన్ నిల్వ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగినది.స్థానిక ఫార్మసీ ఆఫీసర్ ప్రదీప్ కుమార్ నుండి T.B మెడిసిన్ కు సంబంధించిన వివరాలను అడిగి,మండల పరిధిలో T.B రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీయడం జరిగినది.BCG అడల్ట్ సర్వే మరియు %చీూజ్రూ% సర్వే తీరు తెన్నుల గూర్చి సమీక్షించడం జరిగినది.వేసవి కాలంలో తీసుకొనవలసిన చర్యల గురించి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగినది.ఈ కార్య క్రమం లో స్థానిక వైద్యాధికారి డాక్టర్ అశోక్ తో పాటు వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగినది

## టిడిపి మండల పగ్గాలు సునీత కేముందే చెప్పిన సూర్య



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండల టిడిపి అధ్యక్ష పగ్గాలను మాజీ మండలాధ్యక్షుడు మునగపాటి సుబ్బరాజు సతీమణి సునీతకు బుధవారం అధికారికంగా అప్పగించారు. నెల్లూరులో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆనం ఆమె పేరును ప్రకటించారు. దీనితో కొన్ని రోజులుగా టిడిపి అధ్యక్ష పదవి ఎవరు చేపట్టనున్నారు అన్న సందిగ్ధానికి తెరపడినట్లయినది. సాగరం టిడిపి నావకు నాయకుడు ఎవరో అన్న కథనం సూర్య ప్రచురితం చేసింది. ముగ్గురు బరిలో ఉన్నారని, అయితే సునీత పేరు దాదాపు ఖరారు అయినట్లే అని సూర్య ముందే చెప్పింది. మండల చరిత్రలో తొలిసారి టిడిపి మండల అధ్యక్ష పదవి ఓ మహిళను వరించడం ఇదే తొలిసారి. అందున ఓ బీసీ మహిళకు కేటాయించడం పట్ల ఆ పార్టీలో సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. అధ్యక్షురాలిగా పార్టీని అందరినీ కలుపుకొని సునీత ఏ స్థాయిలో రాణించనుంది అన్న విషయంపై ఆసక్తి నెలకొంది.

## కళాకారుడు మృతి-పలువురి సంతాపం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:**ఆత్మకూరు నియోజకవర్గంలోని ఏఎస్ పేట మండలం అనుమసముద్రంకు చెందిన రంగస్థల కళాకా రుడు కప్పల మల్లెంకొండయ్య వయోభారంతో మంగళవారం మృతిచెందారు. శ్రీచౌడేశ్వరి నాట్యమండలి సభ్యుడైన మల్లెంకొండయ్య అనేక ప్రదర్శనల ద్వారా కళాకారుడుగా కొనసాగుతూ 3దశాబ్దాలుగా కళామతల్లికి సేవలందించారు. ఆయన మృతికి పలువురు కళాకారులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మృతదేహాన్ని చౌడేశ్వరి నాట్యమండలి ప్రతినిధులు ఇప్పల్ల రామయ్య, జల్లి కన్నయ్య, చిన్నాబత్తిన వెంకటేశ్వర్లు, చవలం వెంకటయ్య, చవలం ఆదెయ్య, కప్పల శంకరయ్య, గరికపాటి లచ్చయ్య, మద్దు వీరరాఘవులు, ఆమూరి రామ్మూర్తి తదితరులు సందర్శించి ఘననివాళులర్పించారు. అనంతరం మల్లెంకొండయ్య మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన మృతికి ఆత్మకూరు శ్రీరామానాట్యమండలి అధ్యక్షుడు సోమా వెంకటసుబ్బయ్య ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# ఆత్మకూరు నియోజకవర్గం

## 15న మర్రిపాడులో టిడిపి ప్రజాగళం సభ

**మర్రిపాడు మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మర్రిపాడు లో ఈ నెల 15 వ తేదీ తెలుగుదేశం పార్టీ ప్రజాగాళం బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని మర్రిపాడు మండల టిడిపి మండల అధ్యక్షులు అరికట్ల జనార్దన్ నాయుడు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో ముందుగా మర్రిపాడు వెల్కమ్ ఫ్యామిలీ డాబా నుండి ర్యాలీగా బయలుదేరి ఏపిలగుంట రోడ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజాగళం సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పెద్దలు మాజీ మంత్రి వర్యులు, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం.రామనారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి.ప్రభాకర్ రెడ్డి , ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి.చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొమ్మి.లక్ష్మయ్య నాయుడు, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని.కృష్ణయ్య, మాజీ ఎమ్మెల్యే కంభం.విజయరామిరెడ్డి, గుటూరు మురళి కన్నబాబు మరియు జనసేన, బీజేపీ పెద్దలు పాల్గొంటారన్నారు.కావున ఈ కార్యక్రమనికి తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రజాగళం సభను విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.

## డీసీపల్లిలో పొగాకు ధరలు

**మర్రిపాడు మేజర్ న్యూస్:** డీసీపల్లి పొగాకు వేలం కేంద్రానికి బుధవారం రైతులు 809 పొగాకుబేళ్ళను తీసుకురాగా వాటిలో 784 బేళ్లను వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. వివిధ కారణాలవల్ల 15 బేళ్ళు వెనుతిరిగినట్లు వేలం నిర్వహణ అధికారి రాజశేఖర్ తెలిపారు. వాటిలో నో సెల్ 10 నోబిడ్ 4 సి ఆర్ ఒకటిగా పరిగణించబడ్డాయి. వేలంలో 15 కంపెనీల వ్యాపారస్తులు పాల్గొని 2,20,05,001 కోట్ల రూపాయలు వెచ్చించి 95,565 వేల కేజీల పొగాకును కొనుగోలు చేశారు. కిలో గరిష్ట పొగాకు ధర రూ.235 పలుకగా కనిష్ట పొగాకు ధర రూ.222 లు పలికి సరాసరి మొత్తం మీద రూ.230.26 లుగా నమోదయింది.

## ఆనం ను కలిసిన ఏలూరి



**అనుమసముద్రం పేట మేజర్ న్యూస్** మాజీమంత్రి వెంకటగిరి శాసనసభ్యులు ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ని ఏఎస్ పేట మండలం మండలం కావలి యడవల్లి గ్రామ వైయస్సార్ సి పి నాయకులు ఏలూరి మాలాద్రి నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు నెల్లూరులోని ఆనం రామ నారాయణ రెడ్డి నివాసంలో ఏలూరి మాలాద్రి నాయుడు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన సుమారు 60 మందితో కలసి వెళ్లారు ఈ సందర్భంగా ఆనంరామనారాయణ రెడ్డిని శాలువాలు కప్పి మర్యాద పూరకంగా కలసి వచ్చారు త్వరలో భారీ సంఖ్యలో టిడిపి తీర్థం పుచ్చుకోనున్నట్లు సమాచారం ఈ కార్యక్రమంలో ఏఎస్ పేట మండలంలోని టిడిపి నాయకులు పాల్గొన్నారు

## బూదవాడ వాలంటీర్ రాజీనామా



**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలం బూధవాడ గ్రామ సచివాలయం పరిధిలో వాలంటీర్ గా సేవలందిస్తున్న కాకర్ల శ్రీనివాసులు బుధవారం రాజీనామా చేసిన పత్రమును పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. ఈ సందర్భంగా వాలంటీర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆత్మకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మేకపాటి విక్రమ్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడమే ధ్యేయంగా పెట్టుకొని రాజీనామా చేసినట్లు తెలిపారు.

# ఉదయగిరి నియోజకవర్గం

## విద్యుత్ ఘాతంతో విద్యార్థికి తీవ్ర గాయాలు

**ఉదయగిరి మేజర్ న్యూస్** మండల పరిధిలోని దుర్గం పల్లి గ్రామంలో విద్యుత్ ఘాతానికి గురై విద్యార్థికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది వివరాల మేరకు గ్రామానికి చెందిన సింగన బోయిన చంద్రబాబు సుజాతల కుమారుడు సన్నీ పాఠశాలకు వెళ్లేందుకు తయారయ్యాడు ఈ నేపధ్యంలో టిఫన్ చేస్తూ టీవీ చూసేందుకు టీవీను ఆన్ చేయగా ఒక్కసారిగా విద్యుత్ షాక్ కొట్టింది గమనించిన చెల్లెలు శ్రీనిధి చొక్కా కాలర్ పట్టుకుని అన్నను లాగి రక్షించింది ఈ ప్రమాదంలో సన్నీకి ఎడమ చేతి వేలు ఒకటి కట్టు కాగా మిగిలిన వేళ్ళు తీవ్ర గాయాలయ్యాయి తల్లిదండ్రులు ఇద్దరు కూలి పనులకు వెళ్లడంతో సమీపంలో ఉన్న స్థానికులు చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాల తరలించారు అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద ఎర్త్ వైర్ లేకపోవడంతో నివాసాలకు రిటర్న్ సప్లై వస్తుండడంతో ప్రజలు దీక్షకు గురవుతున్నారని గ్రామస్తులు తెలిపారు

## మేకపాటి రాజన్న గెలుపుకై

## గడప గడప ప్రచారం



**ఉదయగిరి మేజర్ న్యూస్.**వందలాది జగనన్న మేకపాటి రాజన్న సైన్యం తొ కలసి నేడు గానుగపెంట పంచాయతీ లోనిమసాయి పేట, వీరారెడ్డిపల్లి లలో ప్రతి గడపకు వెళ్ళి ఉదయగిరి నియోజకవర్గం లో ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేయనున్న మేకపాటి రాజగోపాల్ రెడ్డి గారికి, ఎంపీగా పోటీచేస్తున్న విజయసాయి రెడ్డి గారికి రెండు ఓట్లు వేసీ గెలిపించాలని తద్వార మరలా జగనన్న ని ముఖ్యమంత్రి చేసుకుందాం అని కోరిన మండల కన్వీనర్ గానుగపెంట ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు 2024లో ముఖ్యమంత్రిగా జగన్ అన్నను ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు ఈ కార్యక్రమంలో గానుగ పంట శ్రీనివాస్ రెడ్డి యు గురవయ్య వెంకటమ్మ చిన్న బాల్రెడ్డి తురక రమణయ్య శివమణి చిన్న బాల తదితరులు పాల్గొన్నారు

## ఎంపిపి వెళ్ళినంతమాత్రాన పార్టీకి నష్టం లేదు



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరు ఎంపిపి కేతా వేణుగోపాల్రెడ్డి పార్టీ వీడినంతమాత్రాన పార్టీకి ఏమీ నష్టం ఉండబోదని పలువురు ఆత్మకూరు మండల వైసిపి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం రాత్రి ఎంపిపి కేతా వేణుగోపాల్రెడ్డి వైసిపిని వీడి తెలుగుదేశంలో చేరిన విషయం విధితమే. దాంతో ఆత్మకూరు మండల వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు బుధవారం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్రెడ్డిని కలిసి కేతా పార్టీకి ద్రోహం చేయడం సహించరాని విషయమంటూ విమర్శించారు. ఆయన పార్టీ వీడినంతమాత్రాన ఏమాత్రం నష్టం లేదని, తామంతా రెట్టింపు ఉత్సాహంతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి ఆత్మకూరు మండలంలో అధికంగా ఓట్లు రాబడతామని వారు ఎమ్మెల్యేకు భరోసా ఇచ్చారు.

# కాంగ్రెస్ తోనే విభజన హామీల సాధ్యం-అనిల్ కుమార్ రెడ్డి





**సీతారామపురం మేజర్ న్యూస్** కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే విభజన హామీలు నెరవేరుతాయని ఉదయ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం నాడు బసినేనిపల్లి సీతారాంపురం గ్రామాలలో ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలన్న దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాల అని దానిని నెరవేర్చడం కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. రాష్ట్రంలో రాజన్న పాలన మరల తిరిగి రావాలంటే ఆయన కుమార్తె వైఎస్ షర్మిల రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో వైఎస్ షర్మిల రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ఆమె నమ్మకాన్ని కలిగిస్తారని తెలిపారు. ఉదయగిరిలో తనకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇస్తే ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. ఈనెల 15న సీతారాంపురం మండలంలో ఎంపీ అభ్యర్థి రాజు తో కలిసి ప్రచార కార్యక్రమాన్ని మొదలు పెడతామని తెలిపారు. ఎంపీ అభ్యర్థి రాజు నెల్లూరు జిల్లాకు గతంలో ఐఏఎస్ గా పనిచేసే రిటైర్డ్ అయ్యారని ఆయన పదవిలో ఉన్నప్పుడు ఎందరో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తారని తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలీయమైన శక్తిగా అవతరించి భవిష్యత్తులో అధికారం దిశగా అడుగులు ముందుకు వేస్తుందని తెలిపారు. త్వరలో రాష్ట్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పర్యటన ఉంటాయని కాంగ్రెస్ పార్టీని నూతన ఉత్తేజంతో ఉరక లెక్కిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కానాల హాజరత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులపై ఉక్కు పాదం- ఎస్సై అనూష

**సీతారాంపురం మేజర్ న్యూస్** మండలంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపులపై ఉక్కుపాదంతో అణచి వేస్తానని ఎస్ఐ పత్తిపాటి అనూష తెలిపారు. బుధవారం నాడు బసినేనిపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న కొనిగిపోగు బాలరాజు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకోని 13 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నందుకు ఆమె తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మద్యం తాగేవారు మూడు మద్యం సీసాలు కంటే ఎక్కువ కొనుగోలు చేసిన రవాణా చేసిన చట్టరీత్యా నేరమని తెలిపారు. ఇతర రాష్ట్రాల మధ్య సేవిస్తున్న అక్రమ రవాణాకు పాల్పడినా అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తానని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మండలంలోని 14 పంచాయతీలలో శాంతి భద్రతలకు ఎవరైనా విగాదం కలిగిస్తున్న మద్యం తాగి అల్లరి సృష్టిస్తున్న వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు.



# మా ఓటు నారాయణ సార్ కే

## - మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి

## రమాదేవికి హామీ ఇస్తోన్న ప్రజలు



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక ఓట్లతో నెల్లూరు నగరం ఎమ్మెల్యేగా నారాయణ సార్ ను పిలిపించుకుంటామని ఐదో డివిజన్ ప్రజలు నారాయణ సతీమణి రమా దేవికి హామీ ఇచ్చారు. బుధవారం నగరంలోని జాకీర్ హుస్సేన్ నగర్, 49వ డివిజన్ ఈద్గామిట్ట, 16వ డివిజన్ జగదీష్ నగర్ లలోని తదితర ప్రాంతాల్లో మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆమెకి డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రమాదేవి డివిజన్లలోని ప్రతీ ఇంటింటికెళ్లి టీడీపీ సూపర్ సిక్స్ కరపత్రాలు అందచేస్తూ... 2014 నుంచి 2019 వరకు నారాయణ చేసిన అభివృద్ధిని ప్రజలకి వివరించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుకి ఓటేసి... ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డిని, ఎమ్మెల్యేగా నారాయణను అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం రమాదేవి మీడియాతో మాట్లాడారు. అమ్మ...మీరు అడిగినా...అడగకపోయినా...మా ఇంటి వేసిన రోడ్డు, కాలువలను నిత్యం క్లీనింగ్ చేయించేవారని...అలాగే మాకు టిడ్కో ఇల్లు కట్టించి ఇచ్చారని...అవి పూర్తయినా ఐదేళ్లుగా మాకు ఇవ్వలేదని...వాటిని మాకు ఇచ్చి ఉంటే...మా లాంటి నిరుపేదలకు బాడుగ కష్టాలు తీరేవని పలువురు ఇలా ఎన్నో సమస్యలను నా దృష్టికి తీసుకువచ్చారన్నారు.

# అల్లుడి ప్రయోజనాల కోసం రైతులకు కాకాణి బెదిరింపులు

## మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ధ్వజం




**నెల్లూరు సిటీ ( మేజర్ న్యూస్)** అల్లుడి ప్రయోజనాల కోసం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి రైతులను బెదిరిస్తున్నారని తెలుగుదేశం పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి, సర్వేపల్లి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జట్ల కొండూరులో రూ.11 కోట్లు విలువచేసే భూమి ని రూ.2 కోట్లకే లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బుధవారం మధ్యాహ్నం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సోమిరెడ్డి మాట్లాడుతూ పేదలకు 7 వేల ఎకరాల భూములను పంచానని గొప్పలు చెప్పుకుంటున్న కాకాణి, గ్రామాల వారీగా లబ్ధిదారులు, భూవిస్తీర్ణం వివరాలను సచివాలయంలో డిస్ ప్లే చేయమంటే మాత్రం ఉలకరు. పలకరని ఆరోపించారు.ఆర్టీఐ ద్వారా కోరితే కలెక్టరేట్ అధికారులు మాత్రం 3,300 ఎకరాలు మాత్రమే పంపిణీ చేశామంటున్నారన్నారు. పేదలకు శాశ్వత భూహక్కు కల్పిస్తున్నామని పైకి చెబుతూ వారి దగ్గర ముందుగానే బలవంతంగా సంతకాలు చేయించుకుని తక్కువ ధరకే లాగేసుకుంటున్నారని, మనుబోలు మండల పరిధిలోని జట్లకొండూరు వద్ద జాతీయ రహదారి పక్కనే 16 ఎకరాల భూమి ఉందని, ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరగానే కాకాణి అల్లుడి తరఫు మీడియేటర్ నుంచి బ్లాక్ మెయిల్ కాల్స్. టీడీపీ నుంచి బయటకు రాకపోతే ఆ భూములను నిషేధిత జాబితాలో పెడతామని బెదిరిస్తున్నారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంతో పాటు నెల్లూరు జిల్లా వ్యాప్తంగా వైసీపీ నేతలు బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు.టీడీపీ అధికారంలోకి రాగానే పేదలకు అండగా నిలుస్తాం. రామదాసుకండ్రిగలో జరిగిన బలవంతపు రిజిస్ట్రేషన్లను రద్దు చేయిస్తామని,శాశ్వత భూహక్కు చట్టం ద్వారా నాలుగు దశాబ్దాలుగా భూఅనుభవంలో ఉన్న రైతులకు హక్కులు కల్పిస్తామన్నారు.సర్వేపల్లి నియోజకవర్గంలో జరిగిన భూకుంభకోణాలపై ప్రత్యేక బృందాలతో విచారణ జరిపించి బాధ్యులపై కఠినచర్యలు తీసుకునే వరకు ఊరుకోమని సోమిరెడ్డి హెచ్చరించారు.

# కావ్య ప్రచారంతో కనుమరుగవుతున్న వైసిపి.

**ఆందోళనలో వైసీపీ నాయకులు. జోరందుకున్న కావ్య ప్రచారం.**




**కావలి మేజర్ న్యూస్:** రాష్ట్ర రాజకీయాలు రోజు రోజుకు మార్పులు చేర్పులు జరుగుతున్నాయి. అదే విధముగా కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ జనసేన, బిజెపి, ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ప్రచారం రోజు రోజుకు ఊపొందుకుంటుంది వైసిపి కావలి రూరల్ మండలంలో వైసీపీలో ఉన్న సర్పంచులు వాలంటీర్లు, మాజీ వైసీపీ నాయకులు అధిక సంఖ్యలో కావ్య ప్రచార సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో టిడిపిలో భారీగా చేరికలు జరుగుతున్నాయి. కావలి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ ముందంజలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం రాష్ట్ర పరిపాలన సమృద్ధిగా ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు మార్పులు కోరుకుంటున్నారని ప్రచారంలో కావలి నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. అదేవిధంగా ఎక్కడికి ప్రచారానికి కావ్య వెళ్ళిన అక్కడ మహిళలు బ్రహ్మరథం పడుతున్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ రాబోయే రోజుల్లో మహిళలకు తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేస్తుందని, మహిళలను మహారాణులుగాను, సంపునులుగా చేసే ప్రభుత్వంటీడీపీయే, రాష్ట్రం యువతకు జాబు రావాలంటే బాబు రావాలని అనే నినాదాలతో ప్రచారం ముందుకు సాగుతుంది. అలాగే కావలి నియోజక వర్గం ఉన్న యువతి యువకులు ఉత్సాహంతో తెలుగుదేశం పార్టీలో చేరడం తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయమని కావలి నియోజకవర్గం ప్రజలు విశ్లేషకులు మేధావులు అక్కడక్కడ చర్చించుకోవడం విశేషంగా మారి, ఆ వార్త కావలి నియోజకవర్గం లో సంచలనంగా మారడం విశేషం. కావ్య ప్రచారంలో తండోప తండాలుగా ప్రజలు రావడం నాయకులని ఆశ్చర్యం కలిగింప చేసింది.

# ఎన్నికల ప్రక్రియలో సెక్టోరల్ ఆఫీసర్ల పాత్ర కీలకం





**బాధ్యతగా పనిచేయాలి:జిల్లా ఎన్నికల అధికారి హరి నారాయణన్.**

**కావలి మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రక్రియలో సెక్టోరల్ ఆఫీసర్ల పాత్ర అత్యంత కీలకమని, పోలింగ్ ముగిసే వరకు బాధ్యతాయుతంగా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్. బుధవారం కావలి రెవిన్యూ డివిజన్ అధికారి సెక్టోరల్ అధికారులకు కలెక్టర్ ఎన్నికల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెక్టోరల్ అధికారులు అందరూ శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఎటువంటి పొరపాట్లు లేకుండా పోలింగ్ ప్రక్రియ పూర్తిచేయాలని చెప్పారు. పోలింగ్ రోజు మే 13న పూర్తిస్థాయిలో ముగిసే వరకు సెక్టోరల్ అధికారులు అత్యంత అప్రమత్తంగా తమ విధులను నిర్వహించాలన్నారు. తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వివరాలు, రూట్ మ్యాప్ లను పూర్తిగా సిద్ధం చేసుకోవాలన్నారు. పోలింగ్ కు ముందు, పోలింగ్ జరిగేటప్పుడు, పోలింగ్ తరువాత ఈ మూడు ప్రక్రియలు చాలా ప్రధానమని, అలాగే ఈవీఎంల మేనేజ్మెంట్ పై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఓటర్లకు డోర్ టు డోర్ ఓటరు స్లిప్పులను బూత్ లెవల్ అధికారుల ద్వారా అందించే బాధ్యత సెక్టోరల్ ఆఫీసర్లదే అన్నారు. పోలింగ్ కు 48 గంటల ముందు ప్రిసైడింగ్ ఆఫీసర్లు, సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద అప్పగించే ఈవీఎంలు, స్టేషనరీ నుంచి పోలింగ్ ముగిసిన తర్వాత రిసెప్షన్ సెంటర్ల వద్ద అందించే ప్రక్రియ వరకు సెక్టోరల్ ఆఫీసర్లదే పూర్తి బాధ్యత అన్నారు. అన్ని రకాల సర్టిఫికెట్లను పూర్తిగా చెక్ చేసుకుని రిసెప్షన్ సెంటర్లో అందజేయాలన్నారు. సెక్టోరల్ అధికారులు, పోలీసు అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు ఏ చిన్న సమస్య ఏర్పడినా ఎప్పటికప్పుడు రిటర్నింగ్ అధికారులకు తెలిపి, తగిన పరిష్కారం చేయాలన్నారు. తమ పరిధిలోని సెక్టోరల్ ఆఫీసర్లకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి ఎటువంటి పొరపాట్లు లేకుండా చూడాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఎన్నికల ప్రక్రియకు కావలసిన అన్ని ఏర్పాట్లను ఎటువంటి లోటుపాట్లు లేకుండా ముందుగానే పూర్తి చేసుకునేలా సన్నద్ధం కావాలన్నారు. అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ ముగిసేలా తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కావలి, కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు శీనా నాయక్, విద్యాధరి, కమిషనర్ శ్రావణ్ కుమార్, సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.

# కావలి నియోజకవర్గ రూపు రేఖలు మారుస్తాను.

**- వైసీపీ కి ఓటేసి మరోసారి మోసపోవద్దు.**

**- రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకుందాము.**

**- కావలి టీడీపీ - జనసేన - బీజేపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి .**





**బోగోలు మేజర్ న్యూస్ :-**ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించి కావలి నియోజకవర్గ రూపు రేఖలు మారుస్తానని కావలి టీడీపీ - జనసేన - బీజేపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. పూలవర్షం కురిపిస్తూ, బాణా సంచా పేలుస్తూ ఆహ్వానం పలికారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కరపత్రాలు అందజేస్తూ సైకిల్ గుర్తు పై ఓటు వేసి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గా నన్ను, ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే అరాచకాలు అంతమొందించడానికి టీడీపీ కి ఓటు వేయాలన్నారు. అనంతరం ప్రచార రథం నుండి ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, అభివృద్ధి లేదని తెలిపారు. వైసీపీ కి ఓటేసి మరోసారి మోసపోవద్దని కోరారు. సంపద సృష్టించి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చేసుకుందామని తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే పెన్షన్ రూ.4000 ఇవ్వడం జరుగుతుందని, స్కూల్ కు వెళ్లే ప్రతి విద్యార్థికి 15000 అందజేయడం జరుగుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సంవత్సరానికి 3 సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం, 18 ఏళ్ళు నిండిన ఆడ బిడ్డలకు నెలకు 1500 ఇవ్వడం, రైతులకు సంవత్సరానికి రూ.20000 అందజేయడం జరుగుతుందన్నారు. బోగోలు మండలం లోని అన్ని సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు..

# కావలి నియోజకవర్గం

## ఆర్,ఎస్,ఆర్ ఇంజనీరింగ్ కళాశాల లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ ఐఓటి ల్యాబ్ ప్రారంభం.



**బోగోలు మేజర్ న్యూస్:-**బోగోలు మండలం కడనూతల గ్రామంలోనీ రామిరెడ్డి సుబ్బరామి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ ఇంటర్నెట్ ఆఫ్ థింకింగ్ ల్యాబ్ ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ల్యాబ్ ను డాక్టర్ సిహెచ్ ప్రదీప్ రెడ్డి డీన్, వి ఐ టి అమరావతి యూనివర్సిటీ, శ్రీమతి అనురాధ తోట సీఈఓ, బ్లాక్ బక్స్ ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారు అతిథులుగా విచ్చేసి ల్యాబ్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ల్యాబ్ వల్ల విద్యార్థిని విద్యార్థులకు ఇన్నోవేషన్, టెక్నికల్ లలో కొత్తగా వచ్చేటువంటి విషయాలను త్వరగా నేర్చుకొనుటకు ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. ఈ ల్యాబ్ వల్ల కొత్త కొత్త ప్రాజెక్టులు విద్యార్థులు చేసుకొనుటకు ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ కోఆర్డినేటర్ డాక్టర్. బి .సత్యనారాయణ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్ వి రమణారెడ్డి అని విభాగాల అధిపతులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కావలిలో కలకలం రేపుతున్న కనకదుర్గ గోల్డ్ లోన్.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్థానిక శ్రీరామ్ థియేటర్ రోడ్డులో కనకదుర్గ గోల్డ్ లోన్ అనే ఒక ఫైనాన్స్ కంపెనీ నడపబడుతుంది. ఈ కంపెనీ బంగారు తనకాపెడితే ఖాతాదారులకు లోన్ ఇస్తుంది. అయితే ఇది కావలిలో స్థాపించి సుమారు 10 మాసాలవుతుంది. ఈ కంపెనీలో ఇద్దరు మేనేజర్లు ఒక అప్రైజరు ఒకరు అకౌంటెంట్ ఉంటారు. అయితే బంగారం కుదవపెట్టుకొని డబ్బులు ఇచ్చే వ్యాపారం చేస్తూ ఉంటారు. ఈ కంపెనీ పనే వ్యాపారం చేయడం. అయితే ఖాతాదారులు దగ్గర ఈ కంపెనీలో పనిచేసే వ్యక్తులు బంగారం తీసుకొని డబ్బులు ఇవ్వకుండా రాత్రికి రాత్రి ఉడయించినట్లు విశ్వసనీయ సమాచారం. ఖాతాదారులు కనకదుర్గ గోల్డ్ లోన్ ఆఫీస్ కి వెళ్లి తనకాపేట్టిన బంగారు వస్తువులను అడిగితే సంబంధిత సిబ్బంది సక్రమంగా సమాధానం చెప్పకపోవడంతో లబోదిబోమంటున్న ఖాతాదారులు, ఈ ఫైనాన్స్ లో తనకా పెట్టిన కోటి రూపాయలు వరకు బంగారం మాయమైనట్లు సమాచారం. పనిచేస్తున్న సిబ్బంది చేతివాటం చూపించి పరారైనట్లు సమాచారం. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మరి ఖాతాదారుల పరిస్థితి ఏమిటో... అసలు ఆ కంపెనీలో ఏం జరిగిందో... ఈ పేరుతో ఉండే రాష్ట్రంలో అన్ని కంపెనీల మోసం బయటకు తీయాలని బాధితులు కోరుతున్నారు.

## మాజీ సర్పంచ్ గుడిపల్లి నారయ్య వైసీపీ నుండి టిడిపిలోకి చేరిక



**కావలి మేజర్ న్యూస్:** కావలి రూరల్ మండలం సర్వే పాలెం మాజీ సర్పంచ్ గుడిపల్లి నారయ్య వైఎస్ఆర్ సీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. మంగళవారం రాత్రి కావలి రూరల్ మండలం సర్వాయిపాలెం లో జరిగిన కార్యక్రమంలో కావలి అసెంబ్లీ టిడిపి, జనసేన ,బిజెపి ఉమ్మడి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి వారిని వారికి టిడిపి కండువా కప్పి సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఉగాది పండుగనాడు నారయ్య తెలుగుదేశం పార్టీలో చేరడం శుభ పరిణామము. సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్వేపల్లి నియోజకవర్గం

## ప్రతిపక్ష పార్టీల నిందలు భరించలేక రాజీనామాలు.

## గ్రామ వాలంటీర్లు ఆవేదన.



**ముత్తుకూరు ఏప్రిల్ 10 (మేజర్ న్యూస్)** రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీల నిందలు భరించలేక గ్రామ వాలంటీర్లు రాజీనామాలు చేస్తున్నారని ఈ తరహాలోనే ముత్తుకూరు మండల కేంద్రంలోని మూడు గ్రామ సచివాలయాల పరిధిలో ఉన్నటువంటి గ్రామ వాలంటీర్లు రాజీనామాలు చేస్తున్నట్లు వాలంటీర్లు తెలిపారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయానికి 21 మంది గ్రామ వాలంటీర్లు ఐకమత్యంతో కలిసి వచ్చి గ్రామ వాలంటీర్ల పోస్టులకు రాజీనామాలు చేశారు. ఈ నేపథ్యంలో మండల ప్రజా పరిషత్ ఉన్నతాధికారులకు వారి సమక్షంలోనే రాజీనామా పత్రాలపై లిఖితపూర్వకంగా రాసి సంతకాలు చేసి రాజీనామా లేఖలను అందజేసినారు. ఈరోజు నుంచి విధులకు దూరమవుతున్నట్లు అధికారులకు తెలియజేశారు. రాజీనామాలు అనంతరం కార్యాలయం వెలుపల మీడియాతో రాజీనామాలు చేసినటువంటి గ్రామ వాలంటీర్లు మాట్లాడారు. సేవ చేసే వాలంటీర్లపై రాజకీయ ఆరోపణలు చేయడం భరించలేకపోతున్నామన్నారు. 50 గృహాలకు ఒక వాలంటరీ పని చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నప్పటికీ రాజకీయ ముద్రలు వేయడం మంచి పద్ధతి కాదని ప్రతిపక్ష పార్టీలకు సూచించారు. మరల రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన చేయాలని అదేవిధంగా సర్వేపల్లి శాసనసభ్యులుగా కాకాణి గోవర్ధన్ రెడ్డి విజయం సాధించాలన్నారు. వైకాపా కోసం ప్రచారంలోకి దిగుతున్నామని రాజీనామా చేసిన వాలంటీర్లు పేర్కొన్నారు.

## టిడిపి గెలిస్తేనే పరిశ్రమలు స్థాపన.

## ఎన్నికల ప్రచారంలో సోమిరెడ్డి శృతి రెడ్డి.



**ముత్తుకూరు ఏప్రిల్ 10( మేజర్ న్యూస్)** సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిస్తేనే రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన జరుగుతుందని తన ద్వారా ఉపాధి రంగాలు మెరుగుపడతాయని ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలని సోమిరెడ్డి శృతి రెడ్డి ఓటర్లను కోరారు. బుధవారం బ్రహ్మ దేవం గ్రామపంచాయతీ పరిధిలో రంగాచార్యుల కండ్రిగ, గురవయ్య సాల గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆమె ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సర్వేపల్లి నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పోటీ చేస్తున్న తరుణంలో ఆయన కోడలు శృతి రెడ్డి చేసిన ఎన్నికల ప్రచారం ఓటర్లను ఆకట్టుకుంది. స్థానిక పార్టీ నాయకులతో కలిసి ఆమె ఇంటింటికి వెళ్లి మామయ్య సోమిరెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సైకిల్ గుర్తుకు ఓట్లు వేస్తేనే సంక్షేమ ఉంటుందని తెలియజేశారు. పారిశ్రామిక ప్రాంతంలో పదివేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని ప్రజలు గమనించాలన్నారు. ఈ ప్రచారానికి విశేషంగా స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్, విష్ణువర్ధన్ రావు, పార్టీ జనరల్ సెక్రటరీ మల్లికార్జున్ యాదవ్, తెలుగు యువత అధ్యక్షుడు మునిరెడ్డి, మాజీ ఎంపీపీ దీనయ్య , మైనార్టీ అధ్యక్షుడు షేక్ అలిముత్తు , దళిత నాయకులు రవీంద్ర, పార్టీ కార్యకర్తలు సతీష్ ,నాగేంద్ర, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముత్తుకూరులో వైకాపా ప్రచారం అదిరింది.

## యాదవ వీధిలో మంత్రి కుమార్తె పూజిత ప్రచారం.



**ముత్తుకూరు ఏప్రిల్ 10( మేజర్ న్యూస్)** మండల కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టింది. బుధవారం సాయంత్రం జరిగిన ఎన్నికల ప్రచారం అదిరింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణిపూజిత ప్రచారాన్ని చేపట్టారు. మొదట ఆంజనేయస్వామి ఆలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సర్వేపల్లి నియోజకవర్గం లో వైకాపా అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన తండ్రి రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విజయం సాధించాలని పూజలు చేశారు. ఈ నేపథ్యంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుఈదూరు రామ్మోహన్ రెడ్డి, కే లక్ష్మణ్ రెడ్డి హాజరయ్యారు. మండల వైకాపా అధ్యక్షుడు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, స్థానిక నాయకులు కే లక్ష్మణ్ రెడ్డి, ఎంపీపీ సుగుణ, సర్పంచ్ దువ్వూరు హరికా రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జమీల్, నాయకులు ఈదురు శ్రీనివాసులరెడ్డి, గ్రామ సచివాలయం కన్వీనర్ రాజా, కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదవ వీధిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన లభించింది. మంత్రి కుమార్తె ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కరపత్రాలు పంపిణీ చేయగా ఓటర్లు మద్దతు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓటర్లను కోరారు. మా ఓటు ఫ్యాన్ గుర్తుకే అంటూ గ్రామస్తులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ఎనిమిది కుటుంబాలు చేరిక.



**ముత్తుకూరు ఏప్రిల్ 10( మేజర్ న్యూస్)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు అధికమవుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో చేరికలు జరిగినాయి. కృష్ణపట్నం గ్రామం నుంచి మాజీ వార్డు సభ్యులు కొప్పోలు నాగభూషణం , అదేవిధంగా మరో ఎనిమిది కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఉపసర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాగభూషణంను మంత్రి అభినందించారు. పార్టీలో చేరిన వారందరికీ మంత్రి పార్టీ కండువాలు కప్పి ప్రశంసించి ఆహ్వానించారు. తదుపరి మంత్రి మాట్లాడారు. ప్రముఖ జర్నలిస్టు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపడం చాలా సంతోషంగా ఉందన్నారు. కృష్ణపట్నంలో వైకాపా బలంగా ఉందని గ్రామస్తులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఆరు తడి పంటలపై దృష్టి పెట్టండి.

**విడవలూరు మేజర్ న్యూస్.** ఎడగారులో విడవలూరు మండలంలోని రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయ అధికారిని సత్యవాణి తెలిపారు మండల కేంద్రమైన విడవలూరు లోని ఆర్బికెలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకే రకమైన పంటను ఒకే భూమిలో పలుమార్లు సాగు చేయడం వల్ల చీడ పీడ బెడదలు ఉంటాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని ఆమె కోరారు ప్రస్తుతం సాగుకు అవసరమయ్యే నీటి లభ్యత లేని కారణంగా రైతులంతా దీనిని దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటలైన పెసర మినుము పిల్లి పెసర వేరుశనగ వంటి పంటలను సాగు చేసుకోవడం వల్ల రైతులతోపాటు భూమికి కూడా మేలు కలుగుతుందని తెలిపారు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులకు దీనిపై నిత్యం అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆమె గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## దర్శనమిచ్చిన నెలవంక

## దేశవ్యాప్తంగా

## నేడే రంజాన్ వేడుకలు

**పొదలకూరు (సూర్య)మేజర్ న్యూస్.** ముస్లిం సోదరుల 30 రోజుల కఠిన ఉపవాసాలు అనంతరం బుధవారం నెలవంక దర్శనం ఇవ్వడంతో రంజాన్ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఒకరికి ఒకరు ముస్లిం సోదరులు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు.

# కేంద్ర బలగాలతో కవాతు- జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్





**నెల్లూరు క్రైమ్ (మేజర్ న్యూస్)** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలలో కేంద్ర సాయుధబలగాలు(సిఐఎస్ ఎఫ్), తో ఫ్లాగ్ మార్చ్(పోలీసు కవాతు) నిర్వహిస్తున్నామని ఎస్పీ కె ఆరీఫ్ హాఫీజ్ తెలిపారు. ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా ఓటర్లకు ధైర్యం, చైతన్యవంతులను చేయుటకు ఫ్లాగ్ మార్చ్ ఏర్పాటు చేశామన్నారు. ఈ క్రమంలో బుధవారం నవాబు పేట సిఐ భాభి ఆధ్వర్యంలో మైపాడు గేటు, నవాబుపేట, స్టోన్ హౌస్ పేట తదితర ప్రాంతాల్లో కవాతు నిర్వహించి ఓటర్లను చైతన్యపరిచారని పేర్కొన్నారు. అలాగే కందుకూరు, మర్రిపాడు స్టేషన్ ల పరిధిలలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు తదితర ప్రాంతాల్లో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించామని, ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ప్రజలందరూ ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దని, రాబోయే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత యుతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని ఎస్పీ కోరారు.

# "ఆనం" విజయం ఆత్మకూరు సర్వతోముఖాభివృద్ధికి సోఫానం





**-గత అభివృద్ధే నాన్నను గెలిపిస్తుంది**

**-సేవలందుకునేందుకు ఇవ్వాలి మరో అవకాశం**

**- ఇంటింటా ఆనం కైవల్యారెడ్డి ప్రచారం**

**-విశేషప్రజాస్పందన**

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి, మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని అందరూ ఆదరించి ఆశీర్వదించి ఓట్లేసి విజయం చేకూరిస్తే ఈనియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధి, ప్రధాన పెండింగ్ సమస్యల పరిష్కారం సాధ్యమని రామనారాయణరెడ్డి కుమార్తె, తెలుగుదేశం నాయకురాలు ఆనం లీలాకైవల్యారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలో తెలుగుమహిళ రాష్ట్ర కార్యదర్శి పులిమి శైలజారెడ్డి ఆధ్వర్యంలో వందలాదిమంది మహళలతో కైవల్యారెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని సత్రం సెంటర్‌నుండి వైశ్యాబజార్, హనుమాన్‌సెంటర్, మున్సిపల్ బస్టాండు, జెఆర్‌పేట, బిఎస్‌ఆర్‌సెంటర్‌ల మీదుగా సోమశిల రోడ్డు సెంటర్ వరకు ప్రధాన రహదారిపై ఆమె ఇంటింటా ప్రజారం నిర్వహించారు. ఆమె రోడ్డు కిరువైపులా ఇళ్ళలో, దుకాణాల్లో ఉన్న ప్రజలందరినీ కలిసి కరపత్రాలు అందజేసి ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థిగా తన తండ్రి ఆనం రామనారాయణరెడ్డిలకు సైకిల్ గుర్తుపై ఓట్లేసి విజయం చేకూర్చాలని ఆమె కోరారు. ఆమె వందలాదిమంది మహిళలతో నిర్వహించిన ఈప్రచారానికి ప్రజలనుండి విశేషస్పందన లభించింది. ఈసందర్భంగా కైవల్యారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఆత్మకూరు ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా ప్రాతినిధ్యం వహించిన తనతండ్రి రామనారాయణరెడ్డి అనూహ్యంగా వేలాదికోట్ల రూపాయలతో అనేకానేక అభివృద్ధి పనులు చేశారని, అనేక విద్యవైద్య,పాలనాపరమైన సంస్థలను, అనేక భవనాలు, రోడ్లు, వంతెనలు సాధించారని, ఆయన చేసిన అభివృద్ధి గుర్తించిన ప్రజలు తప్పకుండా నాన్నను గెలిపిస్తారని ఆమె పేర్కొన్నారు. మరో దపా సేవలందించేందుకు తనతండ్రి రామనారాయణరెడ్డి విచ్చేశారని, అందరూ ఆదరించి గెలిపిస్తే నియోజకవర్గంలో పూర్తిస్థాయి, శాశ్వత సర్వతోముఖాభివృద్ధి సాధిస్తారని కైవల్యారెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుమహిళ రాష్ట్ర కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్షురాలు కొర్రపాటి మంజులానాయుడు, మాజీ కౌన్సిలర్లు చెరుకూరు పద్మావతమ్మ, గొరిపర్తి నాగభూషణమ్మ, దోర్నాదుల సురేష్‌బాబు,తెలుగుమహిళా నాయకులు వడ్లమూడి వజ్రమ్మ, సునీత, కోటేశ్వరమ్మ, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, తెలుగుదేశం నాయకులు తోట సుబ్బారావు, చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, ఖాజామస్తాన్, గోరీషబ్బీర్, పాలేటి శేషారెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# వచ్చేది మన ప్రభుత్వమే

**- టీడీపీతోనే డాక్టర్లను మేలు జరుగుతుంది**

**- వైద్యులకి హామీ ఇచ్చిన.. నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ**

**- 45వ డివిజన్ పొగతోటలో ఎన్నికల ప్రచారం**

**- ముస్లిం సోదరులకి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణ, వీపీఆర్**



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**నెల్లూరు నగరం 45వ డివిజన్ లోని...పాత మయూరి హెటల్, పొగతోట ప్రాంతాల్లో...నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా నాయకులు,. కార్యకర్తలు.. నారాయణ, వేమిరెడ్డిలకు ఘన స్వాగతం పలికి...భారీ గజమాలతో సత్కరించారు. అనంతరం టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ నేత డాక్టర్ జెడ్ శివ ప్రసాద్‌లతో కలిసి... డివిజన్‌లోని ప్రతీ హాస్పిటల్ కి వెళ్లి...వైద్యుల్ని కలిశారు. వారితో కాసేపు మాట్లాడి... ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. పలువురు వైద్యులు వారిద్దరి దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. రానున్న ఎన్నికల్లో మీ అందరి సహకారం కావాలని కోరారు. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే మీ సమస్యలను పరిష్కరిస్తామని డాక్టర్లకు హామీ ఇచ్చారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని... ముస్లిం సోదర సోదరీమణులందరికీ... నారాయణ, వేమిరెడ్డిలు రంజాన్ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. అల్లా దయతో... ప్రజలందరూ సంతోషంగా జీవించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రచారంలో పలువురు డాక్టర్లను కలిసి...వారి సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని...రాగానే డాక్టర్లు తెలియజేసిన సమస్యలను కచ్చితంగా పరిష్కరిస్తామని వేమిరెడ్డి వైద్యులకి హామీ ఇచ్చారు. డాక్టర్లందరూ మాకు మద్దతు తెలిపి...ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓటేసి...నన్ను ఎంపీగా, నారాయణని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. వైసీపీ ప్రభుత్వంలో ఏ ఒక్కరూ బాగుపడింది లేదని విమర్శించారు.డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ఈ ప్రాంతంలో అధికంగా వైద్యులు ఉంటారన్నారు. గత 20 రోజుల క్రితమే సుమారు 70 మంది డాక్టర్లను కలవడం జరిగిందని గుర్తు చేశారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ హయాంలోనే ఎన్నో అభివృద్ధి పనులు చేసిన విషయం మీ అందరికి తెలిసిందేనన్నారు. వాటిలో దాదాపు 90 శాతం పూర్తయ్యాయని, కొన్ని పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఎవరికైనా జబ్బులు వచ్చేందుకు కారణాలు రెండేనని...అవి తినే తిండి, తాగే నీరేనన్నారు. అందుకనే నెల్లూరు ప్రజలందరికి స్వచ్ఛమైన నీరు అందించాలన్న ఉద్దేశంతోనే రూ. 550 కోట్లతో సంగం బ్యారేజీ నుంచి డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టును తీసుకువచ్చామన్నారు. అది లాస్ట్ పది శాతంలో ఆగిపోయిందని...ఆ ప్రాజెక్ట్ కంప్లీట్ అయితే...365 రోజులు ప్రజలందరికి మంచినీరు అందుతుందన్నారు. అదే విధంగా దుమ్ము లేకుండా ఉండాలని రూ. 710 కోట్లతో సిటీ అంతా ఎండ్ టూ ఎండ్ రోడ్లు వేశామన్నారు. దోమలు లేని నెల్లూరు నగరంగా మార్చాలంటే...ఒక్క అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్ వల్లే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలోని జిల్లా, నగరం అభివృద్ధి చెందాలంటే...అందుకు కేంద్ర ప్రభుత్వం సహకారం ఎంతో అవసరమన్నారు. ప్రజలందరూ సైకిల్ గుర్తుకి ఓటేసి...ఎంపీగా వేమిరెడ్డిని, ఎమ్మెల్యేగా నన్ను గెలిపిస్తే....కేంద్రం నుంచి వేమిరెడ్డి, రాష్ట్రం నుంచి నేను పెద్ద మొత్తంలో నిధులు తీసుకువచ్చి... భారతదేశంలోనే నెల్లూరుని నెం.1 స్మార్ట్ సిటీగా చేసి చూపిస్తామని ప్రజలకి నారాయణ హామీ ఇచ్చారు.
కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ... నెల్లూరులో అభివృద్ధి అంటే నారాయణ అని...అలాగే మంచి నీటి వాటర్ ప్లాంట్లతోపాటు...దైవ కార్యక్రమాలు తమ సొంత డబ్బులు వెచ్చించే వారిలో వేమిరెడ్డి దంపతులకి మంచి పేరు ఉందని గుర్తు చేశారు. ప్రభుత్వం అంటే మర్డర్లు, దౌర్జన్యం, దోచుకోవడం, కేసులు పెట్టడం కాదని...ప్రభుత్వం అంటే...ఒక్క చంద్రబాబునాయుడుని చూసి నేర్చుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఆయన హితవు పలికారు. అదే విధంగా ప్రజా సేవ ఎలా చేయాలో వేమిరెడ్డి దంపతుల్ని చూసి నేర్చుకోవాలన్నారు. ఏ ఇంటికెళ్లినా... మేము నారాయణ్నే గెలిపించుకుంటామని ఖచ్చితంగా చెబుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో లక్ష మెజారిటీతో నారాయణ, 5 లక్షల మెజారిటీతో వేమిరెడ్డి గెలవడం ఖాయమని శ్రీనివాసులురెడ్డి ధీమా వ్యక్తం చేశారు. డాక్టర్ జెడ్ శివ ప్రసాద్ మాట్లాడారు. నెల్లూరు జిల్లాకి పూర్వ వైభవం రావాలంటే...ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రావాలని...అలాగే నెల్లూరు సిటీ స్మార్ట్ సిటీగా మారాలంటే...ఖచ్చితంగా ఒక్క పొంగూరు నారాయణకే సాధ్యమవుతుందన్నారు. ప్రజలందరూ సైకిల్ గుర్తుకి రెండు ఓట్లేసి...వీరిద్దరిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు

## పోలింగ్ ఏజెంట్లను పూర్తిస్థాయిలో నియమించుకోవాలి

స్థానిక కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా ఓటర్ల నమోదు కొరకు ఈనెల 14వ తేదీ వరకు దరఖాస్తులు తీసుకుంటా మన్నారు. జిల్లాలో నేటి వరకు 20 లక్షల48 వేల252 మంది ఓటర్లు జాబితాలో ఉన్నారన్నారు.వీరిలో 10 లక్షల 2వేల144 మంది పురుషులు 10 లక్షల 45 వేల 917 మంది మహిళలు, థర్డ్ జెండర్ 211 ఓటర్లుగా ఉన్నారన్నారు. ఇప్పటివరకు వచ్చిన అన్ని రకాల దరఖాస్తులను పరిష్కరించగా7వేల 932 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయన్నారు.వీటిని వెంటనే పరిష్కరించ డానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈనెల 12వ తేదీన ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్ లోని శంకరన్ హాల్ లో మొదటి విడత ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల ర్యాండ మై జేషన్ చేస్తామన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు ఈవీఎం గోడౌన్ ను ఓపెన్ చేస్తామన్నారు. జిల్లాలో ఈనెల 18న ఎన్నికలకు గజిట్ నోటిఫికేషన్ ఇస్తామన్నారు. ఈనెల 18వ తేదీ నుండి ఎన్నికలకు సంబంధించి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న ,తెలుగుదేశం పార్టీ ప్రతినిధి రసూల్, బి.ఎస్.పి పార్టీ ప్రతినిధి శ్రీరామ్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి శివరామరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లను ప్రలోభ పెడితే కఠిన చర్యలు

**నెల్లూరు క్రైమ్( మేజర్ న్యూస్)**సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బుధవారం జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ వేదాయపాలెం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. నగర డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, సీఐ పివీ నారాయణ లతో సమీక్షించి ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధి, భౌగోళిక స్థితిగతులు, తదితర వివరాలు పై ఆరా తీశారు.సాదారణ, సమస్యాత్మక గ్రామాల్లో ముందస్తు సమాచారం ఎప్పటికప్పుడు సేకరించాలని ఆదేశించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామ స్థాయిలో సమస్యలు సృష్టించే వ్యక్తులను గుర్తించి వెంటనే బైండోవర్ చేయాలన్నారు. రాజకీయ పార్టీల ప్రచారాలు కొరకు ఇచ్చే అనుమతులను స్టేషనులో అందుబాటులో ఉంచాల న్నారు.ఎన్నికల నియమావళిని అందరూ పాటిస్తూ వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా ఎన్నికల నియమావళిని అతిక్రమించినట్లు సమాచారం తెలిస్తే సి విజిల్ యాప్ ద్వారా, (లేదా) టోల్ ఫ్రీ నంబర్ 112 లకు కాల్ చేసి, సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.

## వైఎస్ జగన్ ను తిరిగి సీఎంను చేసుకుందాం

**మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి**



**మర్రిపాడు మేజర్ న్యూస్ :**అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించి సంక్షేమ పాలన సాగించిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి అన్నారు. ఆయన బుధవారం మర్రిపాడు మండలం చిలకపాడు, శెట్టినముద్రం గ్రామాలలో ప్రజలతో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా ప్రజలతో ముఖాముఖీ మాట్లాడిన మాజీ ఎంపీ గడిచిన ఐదేళ్ల కాలంలో ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందచేసిన సంక్షేమ పథకాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేలా ప్రజలంతా వైఎస్సార్సీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ వెంకటసుబ్బారెడ్డి జె సి ఎస్ మండల కన్వీనర్ సిద్ధం రెడ్డి మోహన్ రెడ్డి భీమవరం సొసైటీ ప్రెసిడెంట్ సోమల మాధవరెడ్డి బోదవాడ సొసైటీ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి సింగనపల్లి మాజీ సర్పంచ్ కాశిరెడ్డి జిల్లా ముస్లిం మైనార్టీ కార్యదర్శి షేక్ మౌలాలి భీమవరం మాజీ సర్పంచ్ బొర్రా వెంకటేశ్వర్ రెడ్డి వైసీపీ నాయకులు మాదాల సుబ్బారావు తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.